సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 02 డిసెంబర్ 2024 : పేజీలు 8


# నా చెంత చేరితే.. నీ స్థలం వదిలేస్తా

**విద్యబుద్ధులు నేర్పే ప్రభుత్వ ఉద్యోగి నిర్వకం..**
**ఆ ఉపాధ్యాయుడి నుండి మాకు ప్రాణహాని**
**పోలీస్‌స్టేషనుకు వెళ్లినా..ఆయనకే వత్తాసు పలుకుతున్న పోలీసులు..**
**ఎఫ్ఐఆర్ నమోదు చేసినా బెదిరింపులు తప్పడం లేదు**
**ఇక మాకు దిక్కెవరు...?**




బద్వేలు, మేజర్‌న్యూస్ : నవ సమాజాన్ని నిర్మించే బాధ్యత కలిగి, చెడు మార్గంలో పయనించే వారిని కట్టడి చేసి విద్యాబుద్ధులు నేర్పించే ప్రభుత్వ ఉపాధ్యాయుడు స్థల వివాదంపై మాట్లాడేందుకు వచ్చిన గృహిణి పట్ల నీవు నా చేరితే నీ స్థలం ఊరికనే వదిలేస్తా అని అంటారని బహిరంగ ఉంటున్నాడని ఆ మహిళ కన్నీటి పర్వంతో పత్రిక విలేకరులకు తన గోడు వెళ్ళబుచ్చింది. ఈ విషయమై పోరుమామిళ్ల స్టేషన్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేసేందుకు వెళితే ఆ ఉపాధ్యాయుడికి రాజకీయ నాయకుల పరుగుబడితో పోలీస్ అధికారులు అండ ఉండడం పట్ల బాధితులని పేపరు లో రాయలేని విధంగా దుర్భాషలాడాలని వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన ఉపాధ్యాయుడు వ్యాపారనిమిత్తమై ప్లాట్లు వేసి 2018 సంవత్సరంలో ఆయనకు సంబంధించిన స్థలాలను మూడు ప్లాట్లు ఆమ్మకం చేసి పూర్తి డబ్బులు కట్టినట్టు అగ్రిమెంట్ కూడా చేయించాడు. ఆ స్థలానికి సంబంధించి కొనుగోలు చేసిన లబ్ధిదారులు అమాయకులు కావడంతో తీవ్ర ఇబ్బందులు గురి చేస్తూన్నాడు. వివరాలు వెళితే కడపజిల్లా పోరుమామిళ్ల మండలంలోని చిన్నాయపల్లి గ్రామానికిచెందిన బొండీగల సుజాత, ఆమె భర్త వంశీకృష్ణలు ఒకప్రక్క పోలీసులు, మరొకప్రక్క మీడియాను ఆశ్రయించారు. చిన్నాయపల్లి గ్రామానికి చెందిన బొండీగల ఈశ్వరరావు అనే ప్రభుత్వ ఉపాధ్యాయులు వేసిన ప్లాట్లలో లక్షా వెయ్యి రూపాయలతో ఏడున్నర సెంట్లు స్థలాన్ని 2018 సంవత్సరం లో కొనుగోలు చేసి అగ్రిమెంట్ రాసుకున్నామన్నారు. ఆస్థలంలో రెండున్న సెంట్లు ఇల్లు నిర్మించున్నామని, మరి కొంత స్థలంలో పశువులను కట్టేసుకున్నేందుకు వినియోగిస్తున్నామన్నారు. మిగిలిన మూడున్నర సెంట్లు స్థలంను అక్రమంగావాళ్ళ అత్త పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. నాకు నీవేకదా అమ్మినది అంటే నాదగ్గర పడుకో...నీకే ఇస్తానని, నా కూతురిని కూడా 8లో

# క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి

## అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: దైనందిన జీవితంలోస్ఫూర్తిని కొనసాగించాలని అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు పేర్కొన్నారు. ఈ పోటీలలో కడప సబ్‌డివిజన్ జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ముగింపు రోజున విజేతలకు బహుమతులను అందజేశారు. నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మూడు రోజులుగా నిర్వహించిన పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఆదివారం సాయంత్రం ముగింపు వేడుకల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు

## ఓవరాల్ ఛాంపియన్ కడప సబ్ డివిజన్ జట్టు ముగిసిన క్రీడా పోటీలు

ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గత మూడు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు కూడా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగాయి. ఫైనల్ మ్యాచ్‌లను అదనపు ఎస్పీ గారు ఆసక్తిగా తిలకించారు. అనంతరం పోలీస్ సబ్ డివిజన్లు, కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల,ఆర్మ్డ్ రిజర్వ్ నుండి పాల్గొన్న పోలీసు క్రీడాకారులు ముగింపు మార్చ్ పాస్ట్ చేసి అదనపు ఎస్పీ గారికి గౌరవ వందనం చేశారు. పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో, వ్యక్తిగత ఛాంపియన్ గా, ట్రాఫిక్ పి.ఎస్ కానిస్టేబుల్ ఎల్.సతీష్ బాబు ( పిసి 3322 ) నిలిచారు, ఓవరాల్ ఛాంపియన్‌గా కడప సబ్ డివిజన్ జట్టు నిలిచింది, స్పోర్ట్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన జట్లకు మరియు డి.పి.ఓ సిబ్బంది, అవుట్ సోర్సింగ్, క్లాస్ ఫోర్ ఉద్యోగుల విభాగాల్లో పాల్గొని విజేతలు గా నిలిచిన వారికి అదనపు ఎస్పీ గారు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు సర్టిఫికెట్స్ అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్‌కు ప్రతీకగా సూచించే పోలీస్ పతాకాన్ని ఎస్పీకి క్రీడాకారులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) .ప్రకాష్ బాబు మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసేలా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభినంద 8లో

# అంగళ్లులో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

**ముందు వెలుతున్న కారును తప్పించబోయి బోల్తా పడిన కనిగిరి ఆర్టీసీ బస్సు**
**పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు.. ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం..**





మదనపల్లె క్రైమ్ న్యూస్ కురబలకోట మండలంలోని అంగళ్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కనిగిరి ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టి బోల్తాఫ్ పడడంతో పలువృత్యవరంగా గాయపడగా వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఘోర రోడ్డు ప్రమాదంలో ఎవరికీ ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు పోలీసులు స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించి ముదివేడు పోలీసులు బాధితుల కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు.. కనిగిరి నుంచి ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో బెంగుళూరు కి వస్తుండగా మార్గమధ్యంలోని కురబలకోట మండలం అంగళ్లు సమీపన ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ముందు వెళ్తున్న కారును ఢీ కొట్టి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడగా స్థానికులు వారిని అంబులెన్స్ లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారికి ఆసుపత్రి అవసరం విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు దీంతో ప్రాణాపాయం తప్పింది. ఇద్దరికీ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు రుయాకు రెఫర్ చేశారు. ప్రమాదంలో గాయపడ్డ వారిలో బెంగళూరుకి చెందిన చిన్నయ్య58, కొండమ్మ48, కోసివారి పల్లి కు చెందిన బావాజీ38, బెంగళూరుకు చెందిన వెంకటరమణ 42, కనిగిరికి చెందిన లేయమ్మ 55, సాలమ్మ58, కనిగిరి వెనుగొండకు చెందిన మాలకొండయ్య 68లు ఉండగా వారిలో మాల కొండయ్య, లేయమ్మల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు వారిని ప్రథమ 4లో

## పలు దొంగతనాలకు పాల్పడిన

# ఇద్దరు ముద్దాయిలు అరెస్టు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణంలో గత నెలలో కొత్తవాండ్ల. శ్రీనివాసులు బ్యాంకు నుండి బంగారు నగలు విడిపించుకుని ఇంటికి తీసుకెళ్తుండగా, దారి మధ్యలో కాపు కాసిన పీట్ల. మహేష్ ,పీట్ల. శరీష్ ఇద్దరు దొంగలు చాకచక్యంగా స్కూటీ నుండి 132 గ్రాముల నగలు,3,10,000 లు నగదు కాజేశారు. దీనిపై బాధితుడు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు ఎస్పీ ఆదేశాలానుసారం ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి, ఆదివారం ఉదయం ప్రత్యేకమైన నిగా లో భాగంగా ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 132 గ్రాముల బంగారు నగలు, మూడు లక్షల 54వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వారు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని కూడా సీజ్ చేశారు. ఇద్దరు ముద్దాయిలపై గతంలో సుమారు పది నుంచి 13 కేసులు ఉన్నట్లు రాజంపేట డిఎస్పి సుధాకర్ బాబు తెలిపారు. రాజంపేటలో జరిగిన దొంగతనాలు చిట్వేల్‌లో జరిగిన దొంగతనాల్లో వీరు ముద్దాయిలుగా గుర్తించారు. వేరే రాష్ట్రంలో కూడా వీరిపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వృత్తిపరంగా వీరు ఇరువురు కేబుల్ ఆపరేటర్లుగా 4లో

# సమష్టి కృషితో ఎయిడ్స్ మహమ్మారిని నివారిద్దాం

## డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ నాగరాజు

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: సమిష్టి కృషితో ఎయిడ్స్ మహమ్మారి నివారిద్దామని డిఎంహెచ్ఓ డాక్టర్ కె నాగరాజు పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కడప నగరంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అధికారులు మరియు అనధికారులు జిల్లా మలేరియా అధికారి, వారి సిబ్బంది ర్యాలీలో పాల్గొని నినాదాలు, ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. డిస్టిక్ డిఈఎమ్ ఓ.భారతి, వారి సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్స్, హెల్త్ సూపర్వైజర్స్ ర్యాలీలో పాల్గొని అవగాహన కార్యక్రమం గురించి నినాదాలు చేయిస్తూ మానవహారం కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి విజయ వంతం చేయడం జరిగినది. జిల్లాలోని నర్సింగ్ కాలేజ్,వివిధ ఫెసిలి టీస్, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని వర్షం వస్తున్న కూడా ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ర్యాలీలో మానవహారంగా ఏర్పడి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేసి విజయవంతం చేశారు ,తర్వాత ర్యాలీని కొనసాగిస్తూ డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు కొనసాగించడం జరిగినది. తర్వాత ఆఫీసులో సభాభవనంలో కార్యక్రమాన్ని పురస్కరించుకొని మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది




దిశా సూపర్వైజర్ పి వి ప్రసాద్ అందరినీ ఆహ్వానిస్తూ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగినది నాగరాజు మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులను వివక్ష లేకుండా చూడాలని హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదని హెచ్ఐవి కి కూడా చికిత్స ఉందని ఏఆర్టి మందుల గురించి తెలియజేశారు ఇలాంటి వ్యాధి బారిన పడిన సమాజంలో వారికి గౌరవంగా బ్రతకడానికి అన్ని హక్కులు కలిగి ఉంటాయని వారికి హెచ్ఐవి 2017యాక్ట్ వీరికి అండగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిఎమ్‌హెచ్ రవి బాబు డిఐఓ ఉమామహేశ్వరరావు, ఆర్ బి.ఎస్.కె. రమేష్ మనోరమ, భారతి, కుమారి పాల్గొన్నారు.

# ఎయిడ్స్ కి మందు లేదు - నివారణే మార్గం

## మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విఘ్నేష్

పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్బంగా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి నుండి ప్రారంభమైన ర్యాలీని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విఘ్నేష్, పట్టణ ప్రాథమిక వైద్యాశాల ల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్బంగా డాక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మనందరి బాధ్యత అని, నిశ్శబ్దాన్ని చేదించి హెచ్ఐవి ఎయిడ్స్ గురించి చర్చించాలని, ప్రతి ఒక్కరు హెచ్ ఐ వి పరీక్షలు చేయించుకోవాలి, తప్పనిసరిగా హెచ్ఐవి స్థితి తెలుసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని, ప్రతి పౌరుడు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. ప్రాంతీయ ఆసుపత్రి నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పుర వీధుల గుండా గాంధీ కూడలి వరకు చేరుకుంది. నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యాశాల ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, లయోలా ఎన్‌సీసీ విద్యార్థులు, బీసీ వసతి గృహ విద్యార్థుల చే నిర్వహించిన ఈ ర్యాలీలో ఎయిడ్స్‌కి మందు లేదు, నివారణ ఒక్కటే మార్గం, ఎయిడ్స్ నివారణ మనందరి బాధ్యత, ఎయిడ్స్ గురించి



తెలుసుకుందాం, ఆరోగ్యం గా జీవిద్దాం, పెళ్లి కి ముందు శృంగారం – హెచ్‌వి ఎయిడ్స్‌కి సన్మార్గం, పెళ్లికి ముందు హెచ్ఐవి పరీక్ష చేయించుకోవడం – బంగారు భవిష్యత్ కి పునాది లాంటి నినాదాలతో గాంధీ కూడలి కి చేరుకుని అక్కడ మానవహారం గా ఏర్పడి ఎయిడ్స్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో సీడీఎస్ డైరెక్టర్ ఏసురత్నం,ఐసీటీసీ,ఎస్ టీ ఐ కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వలి, సబ్ యూనిట్ అధికారులు సిద్దయ్య, సతీష్ కుమార్, టీబీ సిబ్బంది భాగ్యలక్ష్మి, నాయక్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి రహిత సమాజాన్ని సాధిద్దాం

## ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి

బద్వేల్, మేజర్‌న్యూస్ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో బద్వేల్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం వైట్కుద్య సిబ్బందితో ర్యాలీ అనంతరం వైట్కుద్య సిబ్బం దితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సుబ్బారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండడమే సరైన నివారణ అన్నారు అలాగే డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మహేశ్వరరెడ్డి,డాక్టర్ శ్రీనివాసులు వారు మాట్లాడుతూ ఈ వ్యాధి రావడానికి గల కారణాలు విస్తృంగాల శృంగారము, అనాగరిక అలవాట్లు మరియు హెచ్ఐవి ఎయిడ్స్ కలిగివున్న తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజీలు మరియు రక్త మార్పిడి వలనవ్యాప్తి చెందడం జరుగునని, కావున ప్రజల కు ఎయిడ్స్ పైనఅవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నమైనది, అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీలకు హెచ్.ఐ.వి టెస్టులుహెచ్. బి. ఏజిస్ టెస్టులు చేయించాలని పేర్కొనడమైనది, హెచ్ఐవి ఎయిడ్స్ పాజిటివ్ కేసులను ఎ.ఆర్టి. సెంటర్లో కౌన్సిలర్ దగ్గరకు పోయి కౌన్సిలింగ్ మరియు వైద్యము చేయించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నారని పేర్కొనడమైనది, హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య పోరుమామిళ్ల సబ్ యూనిట్ ఆఫీసర్ టీ.నరసింహారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళీకృష్ణ,అట్లూరు హెల్త్ సూపర్వైజర్ వి.శివరాంరెడ్డి కే. వెంకటమ్మ పాల్గొని హెచ్.ఐ.వి గురించి చర్చిద్దాం– సమాజాన్ని కాపాడుదాం, కలిసికట్టుగా పని చేద్దాం –హెచ్ఐవి వ్యాప్తి అరికం సాధిద్దాం, సాధిద్దాం –హెచ్ఐవి లేని సమాజాన్ని సాధిద్దాం, ఇచ్చిలవిడి శృంగారం –హెచ్ఐవి ఎయిడ్స్‌కి శ్రీకరమని నినాదాలతో ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ, ప్రతిజ్ఞ చేయడమైనది, ఈ కార్యక్ర




మంలో తొట్టిగారిపల్లె, గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలైన సురేంద్ర నగర్,గాంధీనగర్,కోటవీధి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ మురళీకృష్ణ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ శ్రీనివాసులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళీకృష్ణ, పోరుమామిళ్ల సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ వి. శివరాంరెడ్డి కే. వెంకటమ్మ మరియు, హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన్ రావు, ఏ.ఎన్.ఎంస్, జి నాగలక్ష్మి ఆర్ లక్ష్మీదేవి జి గురమ్మ జెల్.నారాయణమ్మ మొ ""సి.హెచ్. ఓ రాధ. బి శ్రీనివాసులు ఐ సి టి ఎస్ కౌన్సిలర్ అదులోసెంట్ హెల్త్ కౌన్సిలర్ బి.భారతి లక్ష్మి సిబి కవిత, ఓఆర్‌డబ్ల్యు ఒల్లూరుమ్మ , గోపవరం, తొట్టిగారిపల్లి, సురేంద్ర నగర్, గాంధీనగర్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# ఎయిడ్స్ వ్యాధిని దూరం చేద్దాం వ్యాధిగ్రస్తుని అండగా ఉందాం

## డాక్టర్ పవన్ కుమార్




కమలాపురం, మేజర్‌న్యూస్ : ఎయిడ్స్ వ్యాధిని దూరం చేద్దాం వ్యాధిగ్రస్తునికి అండగా ఉండి ఆదరిద్దాం అని డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థినిలు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నుంచి క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారిని హీనంగా చూస్తారని వారిని దూరంగా పొమ్మని చెప్తారని అది చాలా బాధాకరమన్నారు వ్యాధికస్తుని కాదు ఎయిడ్స్ వ్యాధిని దూరం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు ఎయిడ్స్ అంటువ్యాధి కాదని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను దూరం పెట్టకుండా వారికి ధైర్యం చెబుతూ అండగా ఉండాలన్నారు ఎయిడ్స్ అనేది హెచ్ఐవి వ్యాధిలోని చివరిస్తాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఎయిడ్స్ అనేది ఎలా వచ్చింది? ఏ ఏ మార్గాల ద్వారా వస్తుందో క్షుణ్ణంగా విద్యార్థులకు తెలియజేశారు. ఎయిడ్స్ అనేది మానవ శరీరంలోని తెల్ల రక్త కణాలను నాశనం చేస్తుందని తెలిపారు. ఎయిడ్స్ అనేది కేవలం శారీరక సంబంధాల వల్ల రాదని, ఇతర మార్గాల ద్వారా కూడా వస్తుందని తెలిపారు. ఈ అవగాహన ద్వారా తన తోటి ఇరుగు పొరుగు వారికి అవగాహన కల్పించాలని తెలియజేశాడు. ఎయిడ్స్ అనేది సంక్రమిత వ్యాధి అని తెలిపారు . ఈ కార్యక్రమ%శీ%లో డాక్టర్ తాజుద్దీన్ ఐసీటీసీ జి రాజశేఖర్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ హరినాధ ఆరోగ్య కార్యకర్తలు బాలాజీ హరికృష్ణ రెడ్డి ఏఎన్ఎం ఆశ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా అవగాహన ర్యాలీ




చాపాడు, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ, మరియు సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ 1987 నుంచి ప్రతి సంవత్సరము డిసెంబర్ ఒకటో తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినముగా జరుపుకుంటామని అలాగే ఈ సంవత్సరం "నా ఆరోగ్యం నా హక్కు " అనే నినాదంతో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, మానసికంగా బాధ పడుతున్న వారికి ధైర్యం కలిగే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పెండ్లికి ముందు శృంగారం హెచ్ఐవి/ఎయిడ్స్‌కు శ్రీకారం అన్నారు.ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలిపి దేశం నుండీ పారదోలాలని డాక్టర్ రాజేష్ తెలిపారు. డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ వైద్య రంగంలో ఎన్ని వ్యాధులు వచ్చిన వాటికి మందులు కనిపెట్టగలిగే టెక్నాలజీ మనకు ఉందన్నారు. ఈ వ్యాధి శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని పూర్తిగా దెబ్బ తీస్తుందన్నారు. దీని వలన శరీరం ఇతర వ్యాధులకు గురి ఔతుందన్నారు, రక్తమార్పిడి, కలుషిత సిరంజీల ద్వారాఎయిడ్స్ వ్యాపిచెందుతుందని వారు సిబ్బందికి తెలియజేశారు. 1987 నుండి ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలకు హెచ్ ఐ వి/ ఎయిడ్స్ పైన వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్బంగా డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ శ్రీవాణి గార్లు వైద్య సిబ్బంది,ఆసుపత్రికి వచ్చిన రోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ఓ మహాదేవ్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ సరస్వతీ, టి. ప్రసాద్, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ స్టాఫ్ నర్స్ సునీత, వైద్య సిబ్బంది మేరీ, స్రవంతి, నరేష్ ,ఆశా రాణి, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జి శంకర్ పుట్టినరోజు వేడుకలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం తంబళ్ల పల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకుడు జి శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు. ములకలచెరువు మూడు రోడ్ల కూడలిలో కేకు కట్ చేసి జి.శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకనుఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంనాయకులు మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, రాజంపేట పార్లమెంట్ బీసీ అధికార ప్రతినిధి మోత్కూర్ మౌలా, తంబాలపల్లి నియోజకవర్గ వాణిజ్య అధ్యక్షులు విజయ్ కుమార్, రాజంపేట తెలుగు యువత అధికార ప్రతినిధి కాల మహేష్, తంబాలపల్లి తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కక్కల సుదర్శన్, అగ్రహారం షఫీ, అగ్రహారం జహీర్, ములకల చెరువు మండలం వడ్డెర సాధికారక అధ్యక్షులు కొమ్మిరి నాగమల్లప్ప, నాగరాజ్ యాదవ్, సోంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ నాయుడు, పెద్దపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆది, రెడ్డప్ప, మౌల, ప్రతాప్‌నాయుడు, సోమశేఖర్ నాయుడు, ప్రతాప్, ఉమాశంకర్, శామీర్, రామాంజులు, శివన్న, ఇమామ్ భాష, మోహన్ యాదవ్, వెంకట్రాయప్ప, ఊడగండ్ల కృష్ణప్ప పాల్గొని శంకర యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు

## నియోజవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చేయడమే తన లక్ష్యం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం తాగునీటి సమస్య లేకుండా చూడడమే తమ లక్ష్యం అని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ భైనేని దళితవాడలో ఆదివారం తాగునీటి సమస్య పరిష్కారం కోసం కొత్తగా ఏర్పాటు చేసిన వాటర్ స్కీంను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గజమాలల తో డప్పు వాయిద్యాలతో మంత్రికి స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం తాగునీటి సమస్య లేకుండా చేయడమే తన మొదటి ప్రాధాన్యత అన్నారు తాగునీటితో పాటు సిమెంట్ రోడ్డు డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు ఇప్పటికే గ్రామాలలో సిమెంట్ రోడ్లు తాగునీటి పరిస్థితి మెరుగు పరచడానికి బోర్లు వేయించి పైపులైన్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రామనాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బోటుమీదపల్లె బ్రిడ్జిపై ఉరకలేస్తున్న వరద నీరు



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం టికమ్మపల్లె వద్ద ఉన్న బోటుమీదపల్లె బ్రిడ్జిపై వరద నీరు ఉరకలేస్తూ ప్రవహిస్తుంది. బోటు మీదపల్లె వద్ద నీటి ప్రవాహం ఈరోజు రాత్రి అంతా ఇదే విధగా కొనసాగితే పోలి చెరువు అలుగు పొర్లతోడంతో పాటు రాజంపేట మండలంలోని పలు చెరువులు జలకళ సంతరించుకుంటాయి. ప్రస్తుతం బోటుమీదపల్లె లో భారీ వర్షం కురుస్తున్నట్లు అక్కడి ప్రజలు తెలిపిన మేరకు సమాచారం. బోటు మీదపల్లె లోనే వర్షం భారీగా కూరుస్తుంటే ఇక రైల్వేకోడూరు, తిరుపతి ప్రాంతాల్లో కూడా భారీగా వర్షం కురుస్తూ ఉటుంది. ఆ ప్రాంతాల్లో భారీగా వర్షం కురిస్తే ఆ వరద నీరు బోటుమీదపల్లె, పీవీజీపల్లె, పుల్లంగేరు, ఊటుకూరు వద్ద ఉన్న గరండాల మీదుగా పోలి చెరువుకు చేరుతుంది.

## వీపీఆర్ కండ్రిగ రోడ్డు తెగిపోయిన వైనం నిలిచిన రాకపోకలు



రైల్వేకోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు నియోజక వర్గం లో గుంజన నది ఉదృతంగా ప్రవహిస్తోంది. ఈ క్రమంలో వీపీఆర్ కండ్రిగకు వెళ్లే రోడ్డు నీటిప్రవాహానికి మధ్యలో రోడ్డు తెగిపోయినది.దీంతో అటు ప్రక్కల గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యం గా వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. రైల్వేకోడూరుకి వెళ్లడానికి ఆ గ్రామాల ప్రజలకు వేరే దారి లేక చాలా ఇక్కట్లుకు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత పంచాయతీ అధికారులు, రాజకీయ నాయకులు, చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతులు తొందరగా చేపించమని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అనంత రాజుపేట పంచాయతీలో నారాయణ రాజుపోడు దగ్గర రామయ్య పాలెం రోడ్డు తెగిపోయో పరిస్థితిలో ఉంది. దానికి సంబంధించి ఆ రోడ్డుకు ఎప్పుడో బ్రిడ్జి నిర్మాణం జరగాల్సి ఉండగా 20 సంవత్సరాలుగా ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వాయిదా పడుతూనే ఉంది. ప్రతి సంవత్సరం తెగిపోతూ వుండటంతో తూతూ మంత్రంగా కట్టగట్టి డబ్బులు దండుకొంటున్నారు. ఈ రోడ్డు ప్రతి సంవత్సరం తెగిపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు వ్యవసాయ రైతులు స్థానికంగా ఉండే ప్రజలు చాలా ఇక్కట్లుకు గురవుతున్నారు. ఈ విషయాన్ని స్థాని క టిడిపి నాయకులు జనసేన నాయకులు సర్పం చులు జడ్పి టిసి ఎంపీ టీసీలు రాజకీయ నాయకులు చొరవ తీసుకొని టిడిపి ఇంచార్జీ ముక్కారూపా నందరెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని పలువురు స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

## పిస్టల్ ఎక్విప్మెంట్ మంజూరు చేయాలి

### మంత్రిని కోరిన ఏపీ ఎస్ పి డిసిఎల్ డిఈ ఆదినారాయణ



చిన్నమండెం, మేజర్ న్యూస్ : షూటర్స్ లో సౌత్ జోన్ నందు గోల్డ్ మోడల్ సాధించిన క్రీడాకారులకు స్పోర్ట్స్‌కు సంబంధించిన పిస్టల్ ఎక్విప్మెంట్ మంజూరు చేయించాలని ఏపీ ఎస్పీడీసీఎల్ డిఈ ఆదినారాయణ ఆదివారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి నివాసం నందు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే కాకుండా క్రీడలలో కూడా రాణించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. షూటర్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన కడప విద్యా మందిర్ పాఠశాలకు చెందిన మనస్విని, బౌల భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించాలని మంత్రి వారికి సూచించారు. స్పోర్ట్స్ కు సంబంధించిన పిస్టల్ ఎక్విప్మెంట్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిల తండ్రి ఆదినారాయణకు మంత్రి తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### ప్రజాదర్బార్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండ లం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియో జకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో భూ సమస్యలు అధికంగా ఉన్నా యన్నా రు. భూ సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి భూ బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగు తుందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను మంత్రి స్వీకరించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## బండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : బి కొత్తకోట మండలంలోని బీరంగి నుంచి బండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని ఆదివారం చిన్నమండెం మండలంలోని మంత్రి నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని బండెన్నస్వామిగుడి పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి కోరారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బండెన్న స్వామిగుడి వరకు సిసి రోడ్డు నిర్మించేందుకు తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్వామీకి హామీ ఇచ్చారు.

## వర్షాల దాటికి గిరుజనులకు అవస్థలు



రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని రాములమ్మ కాలవ ప్రాంతం అనేది ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ప్రాంతం ఈ ప్రాంతంలో సినీ నాయకులు ఎన్నో సిని మాలు కూడా షూటింగ్ తీయడం పరిపాటిగా జరుగుతుందని స్థానికులు తెలిపారు . ఈ ప్రాంతంలో రాములమ్మ ఎస్టీ కాలనీ దాదాపు2004 సంవ త్సరంలో టిడిపి ప్రభుత్వంలో ఇండ్లు ఇచ్చినప్పుడు కొట్టుకొని వున్నాము.కాని అప్పటినుండి ఇప్పటివరకు గిరిజన బిడ్డలను ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పట్టిం చుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పుడు 4 రోజుల నుండి నైరుతి బంగాళా ఖాతంలో పెంగల్ తుఫాన్ రావడంతో 40 కుటుంబాలు మొత్తం ఇండ్లపై పడిన వర్షపు చినుకులు ఇంట్లోకి రావడంతో కరెంటు షర్టేజ్ వచ్చి ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయ భ్రాంతులకు గురౌతున్నారు.ఈ ప్రాంతాలలో గుర్రై గిరిజన బిడ్డలు రాత్రి పగలు నిద్రలేక ఇంట్లో బట్టలు అన్ని మూటలు కట్టుకొని రాత్రిపూట బయట ఉన్న పిల్లలను విషపురుగులు, కరెంటు వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అనుక్షణం భయపడుతూ ఉన్నామని అన్నారు. గిరిజన బిడ్డలు రాత్రిపూట ఎక్కడ పండుకోవాలో అర్థం కాక దిక్కు తెలియని పరిస్థితుల్లో ఉంటూ, ఎవరికి చెప్పుకున్నా ప్రయోజనం లేక నిద్రాహారం లేక నా నా అగజాట్లు పడుతూ, మమ్మలను ఎవరు కాపాడుతారు అని ఎదురుచూపులు చూస్తున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలకు కూడా గిరిజన బిడ్డలు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న కూడా ప్రయోజనం లేదని అన్నారు. ఇప్పటికైనా ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం నాయకులు గాని జిల్లా కలెక్టరు అయిన చొరవ చూపి,మీరైనా గిరిజన బిడ్డలు గోడు చూసి వాళ్లకు ఇంటి స్థలాలు కేటా యించి ఇండ్లు మంజూరు చేసి గిరిజన బిడ్డలను ప్రమాదం నుండి కాపాడవల సిందిగా కోరుచున్నాము, లేని పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యం లో గిరిజన బిడ్డలను కలుపుకొని పోరాటానికి సిద్ధమవుతామని తెలియ జేస్తు న్నాము. కార్యక్రమంలో కానూరు పద్మావతి,యాదగిరి వెంకటలక్ష్మి, మల్లిక నాగేష్, నల్లి సుజాత వెంకటమ్మ 40 కుటుంబాల బాధితులు తెలియజేశారు.


# ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దు






రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న ఫెంగల్ తుఫాను కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతుండడంతో రాజం పేట తాసిల్దార్ పీరు మున్నీసా ఆదేశాల మేరకు ఆర్ఐ శేషం రాజు, విఆర్ఓ శివరాజ్ గ్రామాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇళ్ల వద్ద నుండి ఎవరు బయటకు రావద్దని హెచ్చరిం చారు. భారీ వర్షాలు కారణంగా శేషాచలం గిరుల నుండి భారీ ఎత్తున వరద నీరు పులంగిరిలో ప్రవహిస్తోందని ఈ నీరు ఆదివారం ఊటుకూరు మీదుగా వచ్చి పోలి చెరువు, చక్రాల మడుగులోకి కలుస్తున్నాయన్నారు . ఈ వరద నీటి వల్ల కొండ్లోపల్లి, సీతారాంపురం, కుప్ప వారి పల్లి గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని కావున గ్రామాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు పుల్లంగేరు మరియు కాలువ పరిసర గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎవరు బయటకు రావద్దని భారీ ఎత్తున వర్షాలు కురుస్తూ వంకలు వాగులు పొంగి పొల్లుతూ ప్రమాదకరంగా ఉన్నాయని హెచ్చరించారు. గాలులు వేస్తున్న సమయంలో చెట్ల వద్ద కరెంటు స్తంభాల వద్ద గ్రామాల్లో పాడుబడ్డ ఇళ్ల వద్ద ఉండవద్దని వారిని హెచ్చరించారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సంక్షిస్తూనే ఉన్నారని ఎవరు భయాందోళన గురికా వద్దన్నారు.

## ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సమావేశంలో ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు, మేజర్న్యూస్ రైల్వేకోడూరు మండలంలో ఆదివారం ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మీయ సన్మాన సభా వేదికకు ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ , అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి హాజరయ్యారు. రైల్వేకోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ నందు ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సభ సందర్భంగా ఆటోనగర్ వర్క్షాపు కార్మికులు గత 30 సంవత్సరములుగా స్థలం లీజుకు తీసు కొని పనిచేస్తూ జీవనం జరుపుకుంటున్నారని, కార్మికులందరూ సొంత స్థలం లేకుండా అద్దెలు కట్టలేని పరిస్థితులలో అష్టకష్టాలు పడుతూ సతమతమవు తున్నారని, గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారులకు వినతిపత్రములు సమర్పించినా మా ఆటోనగర్ కార్మికులకు న్యాయం జరగలేదని,కావున ఇప్పటి కూటమి ప్రభుత్వము ద్వారా ఆటోనగర్ కార్మికులపై చొరవచూపి ప్రభుత్వ అధికారులతో చర్చించి, ప్రభుత్వ భూములను పరిశీలించి, ఆటోనగర్ కార్మికుల సంక్షేమము కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించి మమ్మల్ని ఆదుకోవాలని అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డికి ఆటోనగర్ కార్మికులు వినతిపత్రం అందించారు. స్పందించిన ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఇచ్చిన వినతిపత్రం పరిశీలించి, రైల్వే కోడూరు నియోజకవర్గ ఆటోనగర్ కార్మికులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహా పడిపూజకు భక్తులు పెద్దఎత్తున తరలిరండి


### - ఆలయ ఉత్సవ కమిటీచే కరపత్రాలు ఆవిష్కరణ

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక అయ్యప్ప దేవ స్థానం నందు కేరళ తంత్రి మనోజ్ తంత్రి ఆధ్వర్యంలో 3వ తేదీ భగవతి సేవా,4వ తేదీ ఉదయం గణపతి హెూమం,కలశాభిషేకం,సాయం త్రం 6 గంటలకు పడిపూజ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీని సభ్యులు తెలిపారు.ఇందులో భాగంగా ఆదివారం ఆలయంలో పడిపూజకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు కేరళలో శబరిమల తరహాలోని రెండో శబరిమలగా ప్రసిద్ధి గాంచిన మదనపల్లి అయ్యప్ప దేవస్థానాన్ని కేరళ అయ్యప్ప దేవస్థానంలో తాంత్రికలే అయ్యప్ప దేవస్థాన విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది.ఈ భగవతి సేవ,పడిపూజ మహెూత్సవం కేరళలో చూడాలంటే ఖర్చుతో కూడుకున్నదని, కానీ మదనపల్లిలో మహిళలకు కూడా ఈ పూజను చూసే భాగ్యము లభిస్తుందని తెలిపారు. కనుక పడిపూజ మహెూత్సవంలో ప్రజలు,భక్తులు పెద్దఎత్తున



పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జర్మన్ రాజు,భగవాన్,హేమంత్,కేశవ,పోస్ట్ ఆఫీస్ రమణ,అమర,శివమూర్తి,వాసు,బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిఖా వేడుకలలో పాల్గొన్న మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని లయ గార్డెన్స్ నందు ఆదివారం బోనామల మాజీ సర్పంచ్ బషీర్ఖాన్ కుమారుడు వసీం ఖాన్ నిఖా వేడుకల్లో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంప్రదాయబద్ధంగా వివాహం చేసుకొని ఒక్కటైన నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాల పరిరక్షణ బాధ్యత హిందువులదే




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : హిందు దేవాల యాలు ప్రభుత్వ అధీనంలో కాకుండా, హిందువులకు అప్పగించాలని, వాటి నిర్వహణ బాధ్యత హిందువులే నిర్వహిస్తారని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు పేర్కొన్నారు. విజయవాడలో జనవరి 5వ తేదిన హైందవ శంఖారావం నిర్వహించనున్నారు. దేవాలయాలు కాపాడుకోవడం కోసం హిందువులను చైతన్యం చేయడం కోసం హిందూసమ్మేళనాలు నిర్వహణలో భాగంగా ఆదివారం మదనపల్లి మండలం, చిప్పిలి సత్యనారాయణ స్వామి ఆలయంలో హిందు సమ్మేళనానికి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్నాయుడు ముఖ్యవక్తిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు దేవాలయం ఆధారంగా విద్య, వైద్య, సామాజిక, వ్యక్తిగత ప్రవర్తన అనేక వేల సంవత్సరాల నుండి పొందుతున్నారని,మన దేవాలయాలను మనమే నిర్వహించుకోవాలన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వీ.హెచ్.పి అన్నమయ్య జిల్లా కార్యదర్శి సురేష్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భగవాన్, వసంత కుమార్,రమణారెడ్డి వేంపల్లి, చిప్పిలి, కోళ్లబైలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అసౌకర్యంగా కొత్త హాస్పిటల్కు వెళ్ళు దారి



చిట్వేలి మేజర్న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రమాదకర స్థితిలో ఉండడం వలన రోగులకు అక్కడ ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో ఇంతకుముందు నాయకులు అధికారులు కృషివలన ఆరోగ్య సిబ్బంది క్వార్టర్స్ ఉండే ముందు భాగాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయి ప్రారంభానికి ఎదురుచూస్తూ ఉంది కోట్ల రూపాయల ఖర్చుపెట్టి నిర్మించిన భవనం హాస్పిటల్కు అనుబంధంగా మరో భవన నిర్మాణం జరిగి అక్కడ ఆరోగ్య సిబ్బంది కొంతమంది విధులు నిర్వహిస్తున్న మాట కూడా తెలిసిందే అక్కడికి పోవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు రాజకీయ నాయకులు మండల ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఇలాంటి ప్రదేశంలో పక్కా రోడ్డు నిర్మాణం నిర్మించాలని అభ్యర్థిస్తున్నారు.

## ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

పని చేస్తున్నారని, నెల్లూరు జిల్లా, బోగోలు మండలం, కప్పరాళ్ల తిప్ప గ్రామానికి చెందిన వాళ్ళగా గుర్తించారు. ముద్దాయిలను రేపు కోర్టు హాజరు పరిచి రిమాండ్ కు పెట్టనున్నట్లు డిఎస్పి సుధాకర్ బాబు తెలిపారు. ప్రజలు కూడా బ్యాంకు నుండి నగలు గాని, నగదు గాని తీసుకొని వచ్చేటప్పుడు అత్యంత జాగ్రత్త వహించాలని, అలా తెచ్చుకునేటప్పుడు వారితో పాటు ఇంకొకరిని కూడా బ్యాంకుకు పిల్చుకుని వెళ్లాలని డిఎస్పి సుధాకర్ బాబు తగు సూచనలు చేశారు. ఎవరైనా అనుమానంగా బ్యాంకుల వద్ద సంచరిస్తున్నారని అనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రత్యేక టీమ్ లో పాల్గొన్న రాజంపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యల్లమరాజు, కోడూరు రూరల్ సర్కిల్ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిట్వేలు ఎస్సైరఘురామును ప్రశంసించారు.

## అంగళ్లులో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)





చికిత్స అనంతరం తిరుపతి రుయాకు రిఫర్ చేశారు. తక్కిన వారంతా మదనపల్లి జిల్లా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు ఘటనపై ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్, సీఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆహా ఏమి రుచి.. నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు






కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడపలో నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు హొటల్ అంటే తెలియని వారెవరు ఉండరు. అనతి కాలంలోనే చేపల పులుసు తయారీలో ఓ ప్రత్యేకతను చాటుకుంది. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలనిపించే కోరిక మాంసాహార ప్రియుల్లో కలుగుతుంది. కడప నడి ఒడ్డున ఉన్న హొటల్ లో చేపల పులుసు అంటే భలే మజాగా ఉంటుంది. రుచి శుచి శుభ్రతకు మారుపేరుగా ప్రఖ్యాతిగాంచింది. నెల్లూరు నుంచి ప్రత్యేక రకమైన చేపలను తీసుకువచ్చి అద్భుతమైన వంటగా తయారు చేస్తున్నారు. నేటి యువతరానికి కూడా చేపల పులుసు తయారీ విధానములో కొత్త రకం రుచులను అందిస్తూ ఉన్నారు. ఇక్కడ వివిధ రకాల చేపల కూర లభిస్తుంది. అభిరుచులకు అనుగుణంగా చేపల కూర తయారు చేయడం తమ ప్రత్యేకత అని హొటల్ యజమాని బాబు ఈ సందర్భంగా వెల్లడిం చారు. ఏది ఏమైనా చేపల కూర తయారీ విధానంలో కొత్త రుచులకు అనుగు ణంగా చేపల పులుసు తయారు చేస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## అపరిచిత వ్యక్తులతో తస్మాత్ జాగ్రత్త

ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఎంత అవసరం వచ్చినా మన అవసరాలు మనమే తీర్చుకోవాలి వేరే వ్యక్తుల సహాయం తీసుకోవాల్సివస్తే తెలిసిన వ్యక్తుల సహాయం మాత్రమే తీసుకోవాలి ముక్కూమొహం తెలియని వ్యక్తుల సహాయం అసలు తీసుకోకూడదు అన్న ప్రస్తుతకాల నానుడిని నిజం చేస్తూ జరిగిన సంఘటన ఇది... వివరాల్లోకి వెళితే ఖాజీపేట కు చెందిన రాజుల చెన్నారెడ్డి (75) అనే వ్యక్తి మైదుకూరు రోడ్డులోని గంగిశెట్టి ఇంటివద్ద ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చారు. తాతా నీకు పెన్షన్ వచ్చిందా.. తాహసిల్దార్ కార్యాలయానికి రా.. మేము నీకు పెన్షన్ మంజూరు చేయిస్తాం ..మేం పంచాయతీ సిబ్బందిమంటూ బైక్ పై ఎక్కించు కున్నారు. మైదుకూరు వైపుకి బైక్‌ని వేగంగా పోనిచ్చారు తాహసిల్దార్ కార్యాలయం ఎంపిడిఓ కార్యాలయం దాటుకుంటూ వెళ్లడం గమనించిన చెన్నారెడ్డి ఇదేమిటి ఎంపిడిఓ కార్యాలయం దాటిపోయింది కదా అంటూ అడుగగా అతని బెదిరిస్తూ బైక్ పై తీసుకెళ్లారు. భూమయ్య పల్లె సమీపంలోని పల్లెలకు వెళ్లే రహదారికి మార్గం గుండా వెళ్లి.. అక్కడ చెన్నారెడ్డి ని కిందకు దించి అతని వద్ద ఉన్న బంగారు ఉంగరం, మొబైల్ తీసుకునే ప్రయత్నం చేశారు. చెన్నారెడ్డి గట్టిగా కేకలు వేయడంతో పొలం దగ్గర ఉన్న స్థానికులు పరిగెత్తుకుంటూ అతని వద్దకు వచ్చారు. వారి రాకను చూసి చెన్నారెడ్డిని అక్కడే వదిలేసి గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై పరారయ్యారు. స్థానికులు చెన్నారెడ్డిని ఏ గ్రామం అంటూ వివరాలు అడిగి తెలుసుకుని క్షేమంగా ఇంటి వద్ద వదిలిపెట్టారు. ఆడిగితేనే సహాయం చేయని ఈరోజుల్లో అపరిచిత వ్యక్తుల కోరి సహాయం చేస్తామని వచ్చినప్పుడు ఒకటికి పది మార్లు ఆలోచించాలి. అపరిచిత వ్యక్తులు మీ గురించి సమాచారం అడిగిన ఎవరికి ఇవ్వకండి.. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు అపరిచితుల బైక్ పై వెళ్లకండి. తెలిసినవారైతేనే వెళ్లండి.. ఇలాంటి ఘరానా మోసగాళ్లు మన చుట్టూ ఉన్నారు. మోసపోయి , నష్టపోయి పలు కష్టాలని నష్టాలని ఎదుర్కొన్నాక పోలీసుల్ని ఆశ్రయించి న్యాయం ఆడిగేదానికంటే ముందుగానే జాగ్రత్తపడాలని ప్రజలకు సూచించారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే - రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని కోమనూతల టు పులివెందుల రోడ్డు ఇరుపక్కల ముళ్ళ పొదలు పెరిగిపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు రైతులు వాపోతున్నారు. లింగాల మండలంలో గ్రామ సభలో కూడా అధికారులకు చెప్పిన ఫలితం లేకపోవడంతో ఇది అధికారుల నిర్లక్ష్యమని పల్లెలో ఒకరికొకరు అనుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇంత ముళ్ళ పొదలు పెరగడం కారణమని ఏదైనా బస్సు కానీ లారీ కానీ వస్తే టూ వీలర్ పోవాలన్న అవకాశం లేదని అంటున్నారు. ఇలా చెట్లు పెరిగిపోవడం వల్ల నెలకు ఈ రోడ్ వెంబడి రెండు యాక్సిడెంట్లు కచ్చితంగా అవుతున్నాయని అంటున్నారు. ఇలా నిర్లక్ష్యం చేస్తే ఆ గ్రామాల రైతులు తోటల వద్దకు వెళ్లాలన్న భయభ్రాంతులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు గ్రామాల రైతులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు ఇరుపక్కల ముళ్ళ పొదలను తొలగించాలని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

## తిరునాళ్ల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తాం

### డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు సిఎస్ఐ చర్చ్ ఇన్స్పెక్షన్ చేయుటకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర, అలాగే ఏఈ రమేష్ బాబు, వారు మాట్లాడుతూ విద్యుత్ లైన్లు ,జాయింట్ లేకుండ చూడాలని ఎటువంటి సమస్యలు వచ్చిన ఏఇ కి గాని, జెఈకి గాని ఎల్‌ఎంకు గాని కలసపాడు సబ్ స్టేషన్ నెంబర్లకు వెంటనే కాల్ చేసి తెలుపగలరు అని , ఎలక్ట్రికల్ స్టాఫ్ అందరు గుడి తిరుణాల లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకొనుటకు 24/7 అందుబాటులో ఉంటారని 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ స్పేర్ అందుబాటులో ఉంచుతామని ప్రజలకు శ్రేయస్సు. సేఫ్టీ ముఖ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జెఈ వినోద్ జేఈ టెక్నికల్ నవీన్, లైన్మెన్ జనార్ధన్ ఎఎల్ఎం రవికుమార్ అలాగే సీఎస్ఐ చర్చ్ ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్, కోశాధికారి రవి క్రీస్తుదారి తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ టౌన్ చర్చ్ లో క్యాండిలేట్ ఆరాధన కార్యక్రమం : పాస్టర్ సల్మాన్ బాబ



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం నగర పరిధిలో సి ఎస్ ఐ టౌన్ చర్చ్ నందు రెవ. యు. సాల్మన్ బాబు ఆధ్వర్యంలో సిఎస్ఐ టౌన్ చర్చ్ కమలాపురంలో క్యాండిలేట్ సర్వీస్ ఆరాధన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమలాపురంలోని సిఎస్ఐ టౌన్ సంఘ సభ్యులు అందరూ పాల్గొని దేవుని ఆశీర్వాదం పొందుకున్నారు క్యాండిల్ ద్వారా దేవుని వెలుగును వారి వారి గృహాలకు దేవుని ఆశీర్వాదములు తీసుకువెళ్లారు జయప్రదం చేయడం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ గురించి తెలుసుకుందాం ఆరోగ్యంగా జీవిద్దాం




మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు కమ్యూనిటి హెల్త్ సెంటర్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ మల్లేష్ అధ్యక్షతన స్థానిక హైస్కూల్ నుండి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ఎఎన్‌ఎంలు, ఆశాలు, ఎంపిహెచ్‌ఏలు, ఎయిడ్స్‌పైన స్థానిక రాయల్ కూడలి (4 రోడ్ల కూడలి) వరకు ర్యాలీని నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్‌పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. డిప్యూటీ డిఎంహెచ్, డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఐవి ఉన్న వారు మందులు వాడాలన్నారు. ఎఆర్‌టి సెంటర్లలో మందులు ఉచితంగా ఇస్తారన్నారు. దీనిని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ డాక్టర్ చాంద్ భాష, సైమన్, ఐసిడిసి కౌన్సిలర్ ప్రసాద్, ఎల్.ఐ. గంగాధర్, ఎఎన్‌ఎంలు, ఆశాలు, లింక్ వర్కర్స్ అమీర్, రమణ, సురేంద్ర, సిబ్బంది మాబూచాన్, సుజాత, రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రబీలో వరి నాట్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ



గోపవరం, మేజర్‌న్యూస్: రబిలో వరి సాగు చేస్తున్న ప్రతి రైతు నాట్లు వేసే మునుపు వరి నారు కొనలు తుంచి నాటడం మంచి పద్ధతని తద్వారా కాండం తొలుచు పురుగు నివారణ అవుతుంది.కాండం తొలిచే పురుగు తల్లి పురుగు తమ గుడ్లను వరి నారులో కొనలపై 400-500 గుడ్లు పెడుతుంది..అవి గొంగళ పురుగుగా మారి కాండం తొలిచి పంటకు విపరీతంగా నష్టము కలిగిస్తుందని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ సూచించారు. ఈ సందర్భంగా రైతులకు కొన్ని సూచనాలు చేశారు. వరి వెన్ను దశలో తెల్ల వెన్నుగా మారుతుంది. తాలు గింజలు తయారు అవుతాయి. కాండం లాగితే సులువుగా వచ్చేస్తుంది.. లోపలి భాగంలో గొంగళి పురుగు కనిపిస్తుంది. రబీ వరిలో దీని ఉధృతి తీవ్రంగా ఉంటుందన్నారు. దీనికి ముందస్తు నివారణకు కొనలు తుంచి నాటడం చాలా ఉత్తమ పద్ధతని, వరి కాండం తొలుచు పురుగు నివారణ కు తల్లి పురుగు (మగ) ఆకర్షించుటకు లింగాకర్షక బుట్టలు ఎకరాకు 8 బుట్టలు నాటిన వారానికి అమర్చాలన్నారు. మగరెక్కలు పురుగులు బుట్టలో పడతాయి,తద్వారా ఆడ రెక్కల పురుగులు గుడ్లు పెట్టలేవు. అలాగే దోమ పోటు నివారణ కొరకు కాలి బాటలు తీయాలి.ప్రతి రెండు మీటర్లు కు వొక అడుగు విస్తీర్ణం గ్యాప్ వదిలి నాటితే గాలి వెలుతురు బాగా సోకి దోమ పోటు రాదు.సులువుగా ఎరువులు,క్రిమిసంహారక మందులు వాడుకోవచ్చు..ఎలుకల నివారణ కూడా సులభం.కావున రైతు సోదరులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు విధిగా పాటించాలి,తద్వారా పెట్టుబడి వ్యయాన్ని గణనీయంగా తగ్గించూ కోవచ్చునని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ సూచించారు.

# ఎన్ సిసి ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ



కడప, మేజర్‌న్యూస్ :ఎస్‌కేఆర్, ఎస్‌కేఆర్ మహిళా కళాశాల ఎన్‌సిసి విద్యార్థినులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భముగా ర్యాలీ నిర్వహించారు ప్రజలందరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి అప్రమత్తముగా ఉండాలని నినాదాలతో కోటిరెడ్డి సర్కిల్ మీదుగా డిఎం హెచ్ ఓ ఆఫీసు చేరుకుని అక్కడ హెల్త్ మెడికల్, ఫ్యామిలీ హెల్పర్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని జిల్లా హెల్త్ ఆఫీసర్ నుంచి సర్టిఫికెట్స్ అందుకున్నారు.

# హైందవ శంఖారావం బహిరంగ సభకు తరలిరండి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ హైందవ శంఖారావం బహిరంగ సభ సందర్భంగా దేశ రక్షణ కోసం లక్షలాదిమంది తరలిరండి అని పిలుపునివ్వడం కోసం హిందూ నగర మాసపత్రిక విడుదల సందర్భంగా సింహాద్రిపురం వేణుగో పాలస్వామి దేవస్థానంలో సమా వేశం చేయడం జరిగింది ఇందులో భాగంగా పెద్దలు లక్ష్మి నారాయణ రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస రెడ్డి మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా లక్ష్మీనారాయణ రెడ్డి హిందూ నగర మాసపత్రికను విడుదల చేసి హైందవ శంఖారావం బహిరంగ సభకు ప్రతి ఒక్క హిందువు తరలి రావాలని మేలుకోవాలని మేలుకొని హైందవ శంఖారావ బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా కోరుకున్నాడు. అలాగే సోషల్ మీడియా ఇంచార్జ్ యాగంటి బాలక్రిష్ణ, హైందవ శంఖారావం గురించి వాటి అవసరం గురించి మన హిందూ సోదరులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, వీర భాస్కర్ రెడ్డి, లోకనాథ్ , వెంకటనారాయణ రెడ్డి, అశ్వత్ రెడ్డి, పుల్లా రెడ్డి, తమ్మిశెట్టి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బలిజలు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి

### జనసేన నేతలు సుంకర శ్రీనివాసులు డా..దాసరి రవిశంకర్

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: బలిజలు ఐక్యంగా ఉంటేనే రాజకీ యంగా, సామాజికంగా అభివృద్ధి చెందవచ్చుని జనసేన పార్టీ జిల్లా అధ్య క్షుడు సుంకర శ్రీనివాసులు,పులివెందుల నియోజకవర్గ నేత డా.. దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని గంగమ్మ దేవాలయం వద్ద ఉన్న కళ్యాణ మంటపం ఎదురుగా టూరిజం భవనం ఆవరణలో జిల్లాలోని బలిజ సోదరులు, సోదరీమణులు కార్తిక మాస వనభోజనం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారన్నారు ఈ వనభోజనం ముగ్గు రాళ్ళ అమరప్ప సహకారంతో, కడప జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి మాదరాసు రెడ్డెయ్య ఆద్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా సుంకర శ్రీనివాసులు, దాసరి రవిశంకర్‌లు మాట్లాడుతూ బలిజలు అన్ని రంగాల్లో రాణించాలంటే అందరూ సమైక్యంగా ఉండి తమ బలాన్ని నిరూపించు కోవాల్సిన అవస రం ఎంతైనా ఉందని చెప్పారు కాపులు, బలిజలు సామాజికంగా, ఆర్థి కంగా, రాజకీయంగా ఎదిగి తమ నాయకుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ముఖ్య మంత్రిని చేసుకోవాలని పిలుపు నిచ్చారు ఇందులో ముందుగా సుంకర శ్రీనివాసులు , దాసరి రవిశంకర్ లు జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ కార్యక్రమం లో దుర్గా ప్రసాద్,హరి ప్రసాద్,రామ క్రిష్ణలతో పాటు జనసేన పార్టీ నాయకులు కార్యక ర్తలు, అభిమానులు వీర మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద రైతుకు ఆర్థిక బలన్నిస్తున్న బత్తాయి తోట..!

### ఉపాధి హామీ పథకం ద్వారా పంట పండిస్తున్న మహిళా రైతు నల్లబల్లి గ్రేసమ్మ
### జాబ్ కార్డు ద్వారా 100 రోజుల పనిదినాలు

కడప, మేజర్‌న్యూస్ : "వ్యవసాయ పంటలు కలిసిరాక.. కష్టాల సాగులో కొట్టుమిట్టాడుతున్న రైతన్నలకు ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం.. కరువు రైతుకు లాభదాయకమైన ఫలసాయాన్ని అందిస్తోంది. దీంతో.. రైతులు వ్యవసాయ పొలాల్లో.. ఉద్యాన పంటలు సాగు చేసేందుకు మక్కువ చూపుతున్నారు.

**లాభాల బాటలో బత్తాయి చెట్ల సాగు..!**

2019-20 ఆర్థిక సంత్సరానికి జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం క్రింద 1866 మంది రైతులు 2,480 ఎకరాల్లో చీని తోటలను సాగులోకి తీసుకోవహరు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అందిస్తున్న ఉపాధి పనులు, రాయితీలు ఉద్యాన రైతులకు మరింత లాభదాయకంగా మారాయి. దీంతో గ్రామీణ రైతులు, రైతు కూలీలు ఉపాధి హామీ పథకంలో అనుసంధానం చేయబడిన బత్తాయి సాగుకు మొగ్గు చూపుతూ... ఉన్న ఊరిలోనే చక్కటి ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. 2024-2025 ఆర్థిక సంత్సరానికి జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద 703 మంది రైతులు 1857 ఎకరాల్లో పండ్ల తోటలను సాగు చేస్తున్నారు. బత్తాయి సాగుకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 246 మంది రైతులు 781 ఎకరాల్లో బత్తాయి తోటలు సాగులో ఉన్నాయి. వ్యవసాయ పంటలకంటే ఉద్యాన పంటల్లో సాగు యాజమాన్య ఖర్చు తక్కువ కావడంతో 100% రైతులు ఆసక్తిగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

**బత్తాయి పండ్ల తోటల పెంపకం ద్వాతా... రైతు ముందంజ.**

చెన్నూరు మండలంలోని దౌళతాపురం గ్రామానికి చెందిన.. జాబ్ కార్డు హొల్డర్ నల్లబల్లి గ్రేసమ్మ (64), చీని చెట్ల సాగు ద్వారా ఉపాధి పొందుతూ ముందడుగు వేస్తున్నారు. సాధారణ దళిత వ్యవసాయ రైతు అయిన గ్రేసమ్మ



భర్త రూబిన్ (లెట్) పేరుతో ఉన్న ఒక ఎకరా బంజరు భూమిలో పంట సాగుచేసిందన్నారు.

**కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ :**



రైతులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అందిస్తున్న ఉపాధి పనులు, రాయితీలు ఉద్యాన రైతులకు మరింత లాభదాయకంగా మారాయని, ప్రభుత్వ పరంగా మరిన్ని ప్రోత్సాహకాలు రైతులకు అందించేందుకు కృషి చేస్తామన్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

# రక్తదానం మనిషికి మరో ప్రాణం

### రాష్ట్ర మైనార్టీ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ ఆధ్వర్యంలో రక్తదా న శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడం అభినందనీ యమని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నా రు. ఆదివారం దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాత కలెక్టరేంట్ వద్ద 14వ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకులకు అందజేయడం హర్షనీయమన్నా రు. రక్తం ప్రాణ దానంతో సమానమని, రక్తం అందక ఎంతోమంది ప్రాణాల కోల్పోతు న్నారని చెప్పారు. గర్భిణీలకు, తల సేమియా వ్యాధి గ్రస్తులకు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఇలా ఎంతోమందికి రక్తం అవసర మని పేర్కొన్నారు. మన్ను రక్బర్ టిడిపి కడప పార్లమెంట్ అధికార ప్రతి నిధిగా ఉంటూ భారీ పోరాటాలు చేశారని తెలిపారు. ఆయన ఆహ్వానం మేరకు కడపకు విచ్చేశానని చెప్పారు. అనం తరం ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ మాట్లాడుతూ దూదే కుల వారికి మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరాన్ని 14 సంవత్సరాల నుంచి నిర్విరామంగా ప్రతి ఏడాది చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా రక్తదాతలను సమా జానికి పరిచ యం చేస్తున్నామని తెలిపారు. తల్లి గర్భం నుంచి వచ్చిన రక్తసంబంధం మరువలేనిదిని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేయడం ద్వారా రక్తసంబంధం ఏర్పడడం మానవ సంబంధా లు మెరుగు పడతాయని పేర్కొన్నారు. భవిష్య త్తులో రక్తదాన శిబిరాన్ని కొన సాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, డాక్టర్ అబిద్, ట్రాఫిక్ సిఐ జావీద్, టూ టౌన్ ఎస్ఐ సిద్దయ్య, సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఎం.బాష, టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి గగ్గుటూరి నజీర్, కోశాధికారి ఆర్.హుస్సేన్, వర్కింగ్ సెక్రటరీ నజీర్, సలహాదారు బాబయ్య, జిల్లా అధ్యక్షులు పి.మహ బూబ్ బాషా, నాయకులు చాగల మర్రి బ్రహ్మయ్య, ఓబులేసు, ప్రభుత్వ ఖాజీలు ఎస్ఎండి తాహిరుల్లా ఖాద్రి, రఫీ, నాయకులు డాక్టర్ నజీముద్దీన్, జిలాని బాష, ఫా రూఖ్, గాజుల ఖాదర్ బాషా, దూదేకుల సోదరులు, శ్రేయో భిలా షులు, రక్త దాతలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ నందూరి శ్రీనివాస్‌కు మొల్ల ఆధ్యాత్మిక సేవా పురస్కారం



కడప కల్చరల్, మేజర్ న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త డాక్టర్ నందూరి శ్రీనివాస్ కు కవయిత్రి మొల్ల ఆధ్యాత్మిక సేవా పురస్కారాన్ని ఆదివారం ప్రదానం చేశారు. సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ ,డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, నందూరి శ్రీనివాసుకు మొల్ల జ్ఞాపికను బహుకరించి, శాలువాతో సత్కరించి, కవయిత్రి మొల్ల జీవిత చరిత్ర పుస్తక ప్రసాదాన్ని అందజేశారు. ఆదివారం కడపలో ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నందూరిని, గానుగపెంట హనుమంతరావు కలిసి, సత్కరించారు. ఈ సంద ర్భంగా నందూరి శ్రీనివాస్, హనుమంతరావు ను మొల్ల సాహితీ పీఠం వివరాలను అడిగి తెలుసుకుని, వారి కృషిని అభినందించారు.

# ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం

## డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం లోని రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ హెచ్.ఐ. వి.ఎయిడ్స్ వ్యాధి గురించి మాట్లాడుకున్నపుడే ప్రజల్లో హెచ్.ఐ. వి. ఎయిడ్స్ వ్యాధి పై చైతన్యం వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ డే నినాదం "హక్కుల మార్గాన్ని అనుసరిద్దాం నా ఆరోగ్యంనా హక్కుతో ముందు కెళ్లాలని అన్నారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 9 ఐ.సి.టి.సి.కేంద్రాల ద్వారా పరీక్షా సేవలు అందిస్తున్నామని మరియు వ్యాధిగ్రస్తులుకు ఏ.ఆర్.టి. కేంద్రాల ద్వారా జీవిత కాలము ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీ.అలీ హైదర్ మాట్లాడుతూ డిసెంబర్ 11వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, స్వయం సహాయక బృంద సభ్యులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అలాగే సామాజిక మద్యమలా ద్వారా విస్తృతంగా ప్రచారము అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వక్తలు పి సి ఎస్ ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ చేన్నారేడీ మాట్లాడుతూ హెచ్ఐవి సంక్రమిత వ్యక్తితో సురక్షితం కానీ లైంగిక సంబందాలు వలన ,హెచ్ఐవి పాజిటివ్ తల్లి నుంచి ప్రసవ సమయంలో బిడ్డకు సంక్రమించవచ్చా అని తెలియజేశారు.హెచ్ఐవి ఇన్ఫెక్షన్ స్పర్శ ద్వారా,దోమ కాటు ద్వారా,వ్యాధిగ్రస్తులకు సేవలు చేయడము ద్వారా ఆహారము,దుస్తులు పంచుకోవడము,మరుగుదొడ్లు ఉపయోగించుకోవడము ద్వారా సంక్రమించదని తెలిపార. ఎన్. ఎస్.ఎస్ వారు విరివిగా అవగాహన, చైతన్య సమావేశాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేయాలన్ ఉండాలన్నారు. ఏఎస్.ఐ. సర్దార్ మాట్లాడుతూ హెచ్.ఐ. వి.ఎయిడ్స్ నియంత్రణలో ఎల్లప్పు డూ పోలిసులు సహకారము ఉంటుందని తేలిపినారు. డి.ఎమ్. హెచ్.ఓ డాక్టర్ కొండయ్య అదనపు డి.ఎమ్. హెచ్.ఓ.డాక్టర్ శైలజ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.నినాదాలు చేస్తూ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం హెచ్.ఐ. వి.ఎయిడ్స్ నియంత్రణలో ఉత్తమ ప్రతిభ కనభరచిన సిబ్బందికి ప్రసంసాపత్రాలు మరియు మెమెంటో డి.ఎమ్.హెచ్.ఓ చేతుల మీద అందచేశారు. కార్యక్రమములో డిఎమ్హెచ్ఓ డాక్టర్ కొండయ్య, అదనపు డి.ఎమ్.హెచ్. ఓ.డాక్టర్ శైలజ, పి.సి.ఎస్.ఎస్. అధ్యక్షుడు చెన్నారెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.వి.ఎస్.నాయుడు,డైట్ ప్రిన్సి పాల్ శివ భాస్కర్, చైల్డ్ ఫండ్ ఇండియా ఏ.పి. సాక్స్ సిపిఎమ్. అలీ హైదర్, రిసోర్స్ పర్సన్ అల్లవలి, ఏ.ఎస్.ఐ. సర్దార్,హెల్త్ ఎడ్యుకేటర్స్ మహమ్మద్ రఫీ, బలరామరాజు, సి.హెచ్.ఓ నారాయణ ఏఎన్ఎమ్లు, అశా కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్: రాయచోటిలోని సుద్దల వాండ్లపల్లి రోడ్డులోని మణికంఠగిరి అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం లో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి హాజరై స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని అయ్యప్ప స్వాము లకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పట్టణంలో మరిన్ని చేపట్టాలని మంత్రి కోరారు.

# ఏపీలో ఉత్తమ ఎన్.సీ.సీ సంస్థగా మిట్స్ కళాశాల



కురబలకోట,మేజర్న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తమ (ఎన్సీసీ) యూనిట్ కలిగిన ఉత్తమ ఎన్.సి.సి సంస్థ (సీనియర్ డివిజన్/సీనియర్ వింగ్)గా గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. 8 సంవత్సరాలుగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సీసీ) కార్యకలాపాల ద్వారా క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వం సమాజ సేవను పెంపొందించడానికి ఇనిస్టిట్యూట్ నిబద్ధతను ప్రతిబింబిస్తూ ఈ అవార్డును అందిం చినట్లు ఆయన అన్నారు. శిక్షణ, సామాజిక సేవా కార్యకలా పాలలో మిట్స్ ఎన్సీసీ (మిట్స్ ఎన్.సీ.సీ) యూనిట్ అసాధారణ పనితీరు రాష్ట్ర మరియు జాతీయ-స్థాయి ఈవెంట్లలో దాని క్యాడెట్ల స్థిరమైన విజయాలను ఈ అవార్డు గుర్తించిందని,(ఎన్సీసీ) లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్కుమార్ మార్గదర్శకత్వంలో, మిట్స్ విజయవంతంగా (ఎన్సీసీ) విలువలుస్ఫూర్తికి ఉదాహరణగా నిలిచే యువ క్యాడెట్లను ప్రోత్సహించి ఈ అవార్డుకు దోహదపడిందని హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఎన్సీసీ డైరెక్టరేటులో ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన అన్నారు. ఈ విజయానికి సహకరించిన వాటాదారులందరికీ కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# 3,4,5 వార్డులలో పర్యటించిన మంత్రి



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణంలోని 3,4,5 వార్డులలో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విస్తృతంగా పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రికి పట్టణంలోని మాసాపేట, కొత్తపేట గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పు కృష్ణమూర్తిని పరామర్శించిన మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి మండలం, మాసాపేట దిగువ వీధిలో నివాసం ఉంటున్న టిడిపి కార్యకర్త ఉప్పు కృష్ణమూర్తి అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను ఆదివారం మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉప్పు కృష్ణమూర్తి నాణ్యమైన వైద్య సేవలు పొంది అనారోగ్యం నుంచి త్వరగా కోలు కోవాలని ఆయనకు తెలిపారు. కార్యక్రమంలో మసాపేట టీడీపీ నాయకులు డాక్టర్ విద్యాదర్ పాల్గొన్నారు.

# యువకులు విరివిగా టిడిపి సభ్యత్వం పొందాలి

## మంత్రి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్: రాయచోటి నియోజక వర్గంలోని యువతీ యువకులు విరివిగా టిడిపి సభ్యత్వం పొందాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని 4వ వార్డు కొత్తపల్లిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024-26 కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్రంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందా లన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలన్నారు. కొత్తపల్లిలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరై టిడిపి సభ్యత్వ నమోదు పొందారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కొట్టే చలపతి నివాసానికి వెళ్లిన మంత్రి



రాయచోటిటౌన్, మేజర్న్యూస్ : రాయచోటి పట్టణంలోని చర్చి వీధిలో నివాసం ఉన్న టిడిపి నాయకులు కొట్టే చలపతి ఆహ్వాన మేరకు ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లారు. చర్చి వీధిలోని పలువురు ప్రజలు మంత్రికి తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు సమస్యలన్నీ పరిష్క రిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ




రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీగా బస్టాండ్ వరకు నినాదం చేస్తూ హక్కుల మార్గా న్ని అనుసరించండి నా ఆరోగ్యం నాకు అనే త్తీమ్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించడం జరిగిం ది. డా, బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ర్యాలీని చెయ్యడం జరిగింది ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి ఎయిడ్స్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గవర్న మెంట్ హాస్పిటల్ స్టాప్, ఐసిటీసీ కౌన్సిలర్ సాదక్ మస్తాన్, ఓఆర్డబ్ల్యూ, డి. వెంకటేశ్ , అడల్ సెంట్ కౌన్సిలర్ వెంకటేష్ , ఎల్ డబ్ల్యూ ఎస్ సి రామ సుబ్బారాడ్డి పాల్గొన్నారు.

# టిడిపి అభ్యున్నతికి మాజీ ఎమ్మెల్యే సేవలు అమోఘం



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ పటిష్టతకు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ సేవలు ఆమోఘమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పెద్ద మండ్యం బస్టాండ్ కూడలి లో మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ 57వ జన్మదిన వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా కార్యకర్తలు, ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగు యువత రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,రాజంపేట ఎస్టిసెల్ అధ్యక్షులు నటరాజ నాయక్, శ్రీనివాసులు, రఘునాథ్ యాదవ్, బిక్కా మధుకర్ యాదవ్, ఓబులేష్ యాదవ్, విశ్వనాథ్ యాదవ్, బస్ బయ్యారెడ్డి ఈ వేడుకలకు హాజరయ్యారు. 2014లో టిడిపి ఎమ్మెల్యేగా విజయం సాధించి తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని గణనీయంగా అభివృద్ధి చేశారని కొనియాడారు.

# రాజంపేటలో భగవద్గీత శ్లోకాల పోటీలు



రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ ఈనెల 11న గీతా జయంతిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు ఘనంగా జరిగాయి.పట్టణ పరిధిలోని మన్నూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన పోటీలకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. 6, 7 తరగతుల విభాగంలో రాజంపేట బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి శ్రావణ లక్ష్మి, అక్షర స్కూల్ కు చెందిన ఆరవ తరగతి విద్యార్థి ఎన్ సాయి యోషిత, రాజు స్కూలుకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి కె సాహితీలు వరుసగా మూడు బహుమతులు గెలుచుకున్నారు. 8, 9, 10 తరగతుల విభాగంలో చిట్వేలు మండలం తిమ్మయ్య గారిపల్లెకు చెందిన ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ 8వ తరగతి విద్యార్థి పి వన్యశ్రీ, రాజంపేట శ్రీ చైతన్యలో 9వ తరగతి చదువుతున్న శివ పార్వతి, రాయచోటికి చెందిన శ్రీ చైతన్య విద్యార్థి పి అన్వితలు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. సంపూర్ణ భగవద్గీత పోటీలలో రాయచోటికి చెందిన అన్విత, మదనపల్లి విజయదుర్గ పాఠశాలకు చెందిన ధన్వికలు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, రాజంపేట ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణల ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.న్యాయ నిర్ణేతలుగా విశ్రాం త ప్రధాన ఆచార్యులు వెంకటసుబ్బారెడ్డి, విశ్రాంత ఉపన్యాసకులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, భగవద్గీత నారాయణ, యూపీ రాయుడు, దామోదరమ్మ, శ్రీదేవి, ఆకేపాటి మహేశ్వరమ్మ, స్రవంతిలు వ్యవహరించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్షులు సాయి లోకేష్, పట్టణానికి చెందిన పాలేటి రాధాకృష్ణారెడ్డిలు మంచి రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ వారిచే పోటీలలో గెలుపు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతి వెయ్యి రూపాయలు, ద్వితీయ బహుమతి 750, తృతీయ బహుమతి 500 రూపాయలను విద్యార్థులకు పంపిణీ చేశారు. సంపూర్ణ భగవద్గీతలో గెలు పొందిన విద్యార్థులకు ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ తిమ్మయ్యగారి పల్లెకు చెందిన ప్రతినిధులు ప్రోత్సాహకంగా చేరో 1000 రూపాయలు నగదు బహుమతిని అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ప్రోత్సహించిన ఉపాధ్యాయులందరికీ తిరుమల తిరుపతి దేవస్థానం వారు పంపిణీ చేసిన శ్రీ రామాయణ సంగ్రహం అనే పుస్తకాలను బహుకరించారు. విద్యార్థులు ఎంతగానో విశేషంగా కృషి చేసి పోటీల్లో పాల్గొన్నందుకు నిర్వా హకులు వారిని అభినందించారు. కార్యక్రమంలో ముప్పాల శివశంకర్ రాజు, సిద్దవటం రెడ్డి ప్రసాద్, అరవ హనుమంతు, నాగా వేణుగోపాల్ రెడ్డి, వేల్పుల వెంకటసుబ్బయ్య, తంబా సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిస్ ఏషియా పూజా నిగంతో అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు




రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట కు చెందిన హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ దేవనాగరి సేవా సమ్మాన్ పురస్కారాన్ని ఆదివారం హైదరాబాద్ లో మిస్ ఏసియా-2020 పూజానిగంతో అందుకున్నారు. దేవనాగరి ఉత్థాన్ ఫౌండేషన్ వారు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో హిందీ ప్రచారం హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి ఉపాధ్యాయులను గుర్తించి ప్రతి ఏటా పురస్కారాలను అందజేస్తుంది. 2024 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ నుండి రాజంపేటకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ ఎంపిక అయ్యారు. ఆదివారం హైదరాబాదులో పురస్కారాన్ని అందుకున్నారు. ఈయన ప్రస్తుతం పుల్లంపేట మండలం టీ. కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు.

# చిన్నారి వైద్యానికి చేయూతనందించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో చిన్నారి వైద్యానికి 10 లక్షల రూపాయ లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండ లం పైడిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కుమారుడు బాబా రియాజ్ (10 నెలల నుండి కాలేయం వ్యాధితో బాధపడుతున్నాడు. వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించి, ఈరోజు చిన్నారి తండ్రి మహమ్మద్ రఫీకు (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను అందజేసా రు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహా యనిధి పేదల పాలిటవరంగా మారిందని, ముఖ్యమంత్రి పేదల పట్ల చాలా మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ఉంటారని, దీని వలన పేదలకు లక్షలలో ఆర్థిక సహాయాలు అందుతున్నాయన్నారు. పేద లు వైద్యము పొందటానికి అవసరమయ్యే ఆర్థిక సహాయము అందించటం కోసం తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హామినిచ్చారు. అడిగిన వెంటనే తమ చిన్నారినికి ఆర్థిక సహాయం అం దించిన శాసనమండలి సభ్యులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తమ కుటుంబం ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు పింఛన్లు

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి




కడప కార్పొరేషన్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభు త్వం పేదలకు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నామని అర్హు లైన ప్రతి ఒకరు అప్లై చేసు కోవాలని పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీని వాస రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అధి కారంలోకి వస్తే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని ఆరోజు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 5 నెలలకే అర్హులైన పేదలికి కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుంది అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడే కాని ఒక కొత్త రేషన్ కార్డు కాని, ఒక కొత్త పింఛన్ కాని మంజూరు చేసిన దాఖలాలు లేవు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకుని కార్డులు రాని వారికి కూడా ఈ కూటమి ప్రభుత్వం లో మంజూరు చేస్తాము అని తెలియ చేసారు. కొత్త రేషన్ కార్డులు పింఛన్లకు రేపటి(డిసెంబర్ 2) నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది అని అన్నారు. సంక్రాంతి కానుకగా అర్హులకు జనవరిలో కొత్త కార్డులు మంజూరు చేస్తాము అని తెలియచేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో, ఉన్న రేషన్ కార్డులపైన జగన్ మోహన్ రెడ్డి ఫోటో వేసి కోట్లాది రూపాయలు ప్రజల ఖర్చు చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో వచ్చే కొత్త కార్డులపై పాలకుల పేరు లేకుండా రాజముద్రతో జారీ చేస్తుంది అని తెలిపారు.

# నా చెంత చేరితే.. నీ స్థలం వదిలేస్తా

(మొదటి పేజీ తరువాయి)

రమ్మంటున్నారని వాపోయింది. పోలీసులను ఆశ్రయిస్తే నన్ను వారు కూడా అసభ్యకరంగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో కూడా వారి బంధువులు నారాయణ, భార్య, తమ్ముడు, మరికొందరు నాపై దాడి చేశారన్నారు. పోలీస్ స్టేషనుకు వెళ్లి చెప్పిన మహిళ అని చూడకుండా పోలీసులు కూడా కనీసమర్యాద కూడా ఇవ్వకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వాపోతున్నారు. బయట ఈశ్వర్ రావు ఎవరికి ఏరకంగా చెప్పకున్న ఇక్కడ నాదే పైచేయి అవుతుందని బహిరంగ చెప్పడం వల్ల అధికారులు ఆయన కను సన్నుల్లో ఉన్నట్టు అర్థమవుతుంది, మిమ్ములను గ్రామంలో లేకుండా వెళ్ళగొడతానని హెచ్చరిస్తున్నాడ ని, నాభర్తఆటో తొలితేగాని మాకు జీవనం జరగదని, కూలి నాలి చేసుకొని, ఇంటిస్థలం కొంటె ఇలా మోసం చేసి పడుకో మంటూ వేదిస్తున్నారన్నారు. ఒంటరిగా ఆటో తొలుతున్న నాభర్తను గాని, ఒంటరిగా ఉన్న నా కుమార్తెనుగాని, నన్ను గాని ఏమైనా చేసేందుకు వెనుకాడ కుండా వెంటాడుతున్నారని, ఈశ్వర్ రావు ఎస్ నమోదు చేసినప్పటికీ వారి కుటుంబ సభ్యుల నుండి మాకు ప్రాణ హాని ఉందన్ని భయాం దోళనలు గురవుతున్నారు. మా కుటుం బానికి ఏమైనా హాని జరిగితే పోలీసులు భాద్యుల న్నారు. మాకు దిక్కేవ్వరని మీరైన కాపాడాలని మీడియాను వేడుకున్నారు. జిల్లా ఎస్పీ, డిఎస్పీ, కలెక్టర్ మాకు రక్షణగా నిలిచి మాస్థలాన్ని మాకు దక్కేలా ఈశ్వర్‌రావు నుండి కాపాడాలని వారు కోరారు.




# క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

నీయమన్నారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి క్రీడలు, వ్యాయామం ఒక భాగంగా ఉండాలని సూచించారు. పోలీసు క్రీడలలో ఎక్కువ మంది ఔత్సాహికులు పాల్గొనేలా క్రీడలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య మాట్లాడుతూ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్న సిబ్బందిని అభినందించారు. కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, బాస్కెట్ బాల్, షాట్ ఫుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, అథ్లెటిక్స్, 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, టగ్ అఫ్ వార్ మొదలగు క్రీడలలో ప్రతిభ కనబరచిన వారిని ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర డి.జి.పి గారి ఆదేశాల మేరకు ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని బి.రమణయ్య గారు తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు మరియు పోలీసు సిబ్బందికి, జిల్లా అదనపు ఎస్పీ మెమెంటోలను అందజేసి అభినందించారు. ముగింపు సందర్భంగా బాణాసంచా వెలుగులు అంబరాన్నంటాయి. కార్యక్రమంలో కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ఎ.ఆర్ డి.ఎస్.పి శ్రీ మురళీధర్ , పులివెందుల డి.ఎస్.పి శ్మురళి నాయక్, ప్రొద్దుటూరు డిఎస్పి భక్తవత్సలం, జమ్మలడుగు డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి శ్రీ రమాకాంత్, డిపిఓ ఎఓ జ్యోతి, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, టైటస్, శివరాముడు, జిల్లాలోని సీఐలు, ఎస్.ఐ లు, ఆర్ఎస్ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్, పోలీసు సిబ్బంది, పిఈటీ మాస్టర్లు పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, వేంపల్లి, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం, బి. కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# ప్రజాసేవకే నా జీవితం అంకితం...!

## పదవులపై నాకు ఎలాంటి వ్యామోహం లేదు..
## తెలుగుదేశం సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి

బద్వేల్, మేజర్‌న్యూస్: దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, నియోజవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి చూపిన రాజకీయ మార్గంలో వారి అడుగుజాడలలో ప్రయాణిస్తానని , తెలుగుదేశం సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి ఆదివారం తెలిపారు. నాగు పదవులపై ఏనాడు ఆశపడలేదు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, లోకేష్‌లు ఏ పదవి ఇచ్చినా ఇవ్వకపోయినా పార్టీ కోసం అహర్నిశలు కృషి అధిష్టానం నాకు ఏ పదవి అయినా కట్టబెడితే ఆ పదవికిన్యాయం చేకూరుస్తారన్నారు. సాధారణంగా రాజకీయ నా యకులు పదవులపై ఆశలు పెంచుకొని ప్రజలతో ఓట్లు వేయించుకొని పదవులువచ్చాక ప్రజల కష్టాలను మర్చిపోతారుఅని కానీ బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అవసరం వచ్చిన వెంటనే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ అయినా నేను ఎవరు అధికారం అధికారంలో ఉన్న వారి చేత పనులు చేయించుకునే సత్తా ఉన్నప్పటికీకానీ గత 32 సంవత్సరాల నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి నేర్పిన రాజకీయ బాటలో నిరంతరం అట్లూరు మండలం బద్వేల్ మండలం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తూ సత్యం, ధర్మం, నీతి నిజాయితీగా రాజకీయం చేస్తున్నానియానారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి దేనిలో లేదని ఆయన అన్నారు. నేను గత కొన్ని సంవత్సరాల నుండి అట్లూరు మండలంలోని 12 గ్రామపంచాయతీలలో మరియు బద్వేల్ పట్టణంలోని కొన్ని వార్డులలో నీ ప్రజలకు సేవలు అందిస్తున్నాను అని ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామాలలో నివాసం ఉంటున్న నిరుపేదకుటుంబాలకు, అనారోగ్య బాధితులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పార్టీ ఇంచార్జ్ నేతృత్వంలో పరిష్కారం చేసుకుంటున్నామని, పెన్షన్లు గ్రామాల్లో రోడ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అట్లూరు మండలం లో ఉన్న రైతులు పంటలను కాపాడుకునేందుకు చెరువులకు నీటిని అందించుటకు తెలుగు గంగకాలవ రిపేర్లు మరమ్మత్తులు కాలువ నిర్మాణాలకు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 1000 వీధిలైట్ల కోసం సొంత నిధులు వెచ్చించడం ఇలా నేను ఏ పని చేసినా ప్రజలతో ఎలాంటి పైసలు ఆశించకుండా వాళ్ల పనుల కోసం నా వ్యక్తిగత డబ్బులను ఖర్చు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కృషి ఇన్ఫ్రాటెక్ కంపెనీలో సుమారు రెండువేల మందికి పైగా జీవనోపాధి కల్పించడం జరిగిందని, కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య ఉందని నా దృష్టికి రావడంతో 4మంచినీటి ప్లాంట్లకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటివి ఎన్నో ముఖ్యమైన పనుల కోసం నిరంతరం ప్రజలకు విజయమ్మ, రితిష్ రెడ్డి ల అండతో నేను సేవ చేయడానికి ముందు ఉంటానని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. నా సొంత డబ్బులతోనే 50 కి పైగా నూతన దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. వీరారెడ్డి



విజయమ్మ రితీష్ రెడ్డి నేర్పిన రాజకీయంలో నేను ఉన్నన్ని రోజులు ప్రజలకు నిరంతరం సేవకుడినిగా సేవలు అందిస్తూ ఉంటానని ఆయన తెలిపారు. అదేవిధంగా నా కష్టాన్ని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబు నాకు ఎలాంటి పదవి ఇచ్చినా దానికి సంపూర్ణ న్యాయం చేస్తానని ఆయన అన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు సేవలు అందించడానికి కారకులు కావున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని మునుముందు రాజకీయాల్లో వారి ఆశీర్వాదం నాపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడుజొన్నవరం అరవశ్రీనువాసులరెడ్డి మాట్లాడుతూ మంచూ రు సూర్యనారాయణ రెడ్డికి కులమత బేధాలు ఉండవని ఆయన వాటిని పక్కన పెట్టి మను షులందరూ సమానం అని చూసే వ్యక్తి మంచూ రు సూర్యనారాయణ రెడ్డి అని మా అట్లూరు మండలానికి ఆయన గత కొన్నిసంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి సహకారంతో సేవలందిస్తున్నారని, రాజకీయ మార్గంలో వారు సహనం ఓర్పుతో ప్రజల మధ్య లో ఉంటూ ప్రజల సమస్యల్లో లీలమై సమ స్యలను పరిష్కరిస్తున్నాడని ఆయన కష్టానికి సరైన ఫలితం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టాలను, రైతుల కష్టాలను గుర్తించి మంచూరు సూర్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే తక్షణమే పరిష్కారం చేసే వారని మా బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలందరూ దివంగత మాజీమంత్రివీరారెడ్డిని, అట్లూరు మండలంలోని ప్రజలు సూర్యనారాయణ రెడ్డిలని ఒక దేవుడిలా కొలుస్తారని ఇలాంటి నాయకులు రాజకీయాలలో ఎల్లకాలం ఇలాంటి మంచి నాయకులు ఉండాలని తెలిపారు. అదేవిధంగా అట్లూరు మండలం, బద్వేల్ పట్టణంలో గ్రామ ప్రజల సమస్యల్లో భాగంగా పంచుకొని గ్రామాలకు ప్రజలకు వెన్నుముకగా నిలిచిన లాంటి మంచి నాయకుడు మా గ్రామాల మధ్యన ఉన్నందుకు మేము ఎంతో పుణ్యం చేసుకున్నామని అట్లూరు మండలం, బద్వేల్ పట్టణ ప్రజలు అంటున్నారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డికి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నేర్పిన రాజకీయంలో వారితోపాటు అడుగులు వేస్తూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి కష్టాన్ని గుర్తించి త్వరలోనే మంచి పదవి ఇవ్వాలని నియోజవర్గ పలువు కార్యకర్తలు కోరుకుంటున్నాను.

# నేడు ప్రతిష్టాత్మకంగా ఎస్‌పిజి దేవాలయ 137 వ వార్షికోత్సవ వేడుకలు



కలసపాడు, మేజర్‌న్యూస్: కడప– ప్రకాశం జిల్లా సరిహద్దుల నియోజకవర్గం లోని కలసపాడు మండల కేంద్రం నందు తెల్లదొరలచే నిర్మింపబడిన క్షేత్రంగా 137 సంవత్సరాల క్రితం నిర్మింపబడిన పరిశుద్ధ దేవాలయాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రతి ఏటా వార్షికోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన దైవ దర్శన పుణ్యక్షేత్రంగా వెలసిన పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు(ఎస్పీజీ) సిఎస్ఐ దేవాలయం. మనస్సును హత్తుకొని ప్రశాంతమైన వాతావరణం, ప్రక్కనగలగలా ప్రవహించే ఎగువ సగిలేరునది. నూతనంగా నిర్మించిన తెలుగుగంగ కాలువ' అక్విడేట్'సందర్శకులను యిట్టే ఆకట్టుకొనే పురాతన ఇటుక కట్టడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత. ప్రతి మానవుడు దేవుణ్ణి భక్తి భావాలతో ఆరాధించే ఈ స్థలాన్నే దేవాలయం అంటారు. ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతానికి తలమాణికమని పేరుగాంచిన ఈ దేవాలయం లో ప్రతి సంవత్సరము డిసెంబర్ నెల 2, 3తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరునాళ్ళు జరుగుతుంది. ఈ ప్రతిష్ట పండుగకు భక్తులు, గురువులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ విశిష్ట ఆలయంలో జరుగుతున్న దైవప్రార్ధనలు, దైవవర్తమానం లను అందించేందుకు,ఆంధ్రప్రదేశ్, లోని నంద్యాల డయాసిస్ బిషప్ ఇంచార్జి రైట్ రెవరెండ్ జార్జి కోర్నిలియస్ గారి ఆశీస్సులతో ఈ ఏడాది 137వ వార్షకోత్సవము ప్రతిస్టాత్మకంగా నిర్వహించడం కోసం, దేవాలయం పాస్టరేట్ కమిటీ, సంఘ పెద్దలు, కన్వీనర్లు,ఆర్డర్ ఇన్ మన్ యూత్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో గత నెలరోజులగా చర్చి ప్రాంగణం నందు అన్ని ఏర్పాట్లను చేపట్టడం చూపరులకు ఆకర్షనీయంగా ఆహ్లాదకరంగా ఉండటం విశేషం. కలసపాడు టౌన్ లో విరాజిల్లుతున్న ఈ విశిష్టాలయం అన్ని వర్గాల వారికీ ఆత్మీయ సంతృప్తి ని అనుగ్రహించాలని, భక్తులకు మోక్ష సంప్రాప్తిని కలిగించాలని, రాబోయే కాలంలో ఎందరికో మరేందరికో సత్యమార్గాన్ని చూపించే స్వర్ణాలయంగా, పేరు పొందాలని కోరుకుంటున్నామన్నారు. బస్సుసౌకర్యం: కడప నుండి 99 కిలోమీటర్లు పోరుమామిళ్ల నుండి గిద్దలూరు, మైదుకూరు నుండి గిద్దలూరు, బద్వేలు నుండి గిద్దలూరు. గిద్దలూరు నుండి పోరుమామిళ్ల వైపు వెళ్లే బస్సులను ఎక్కితే కలసపాడు కు చేరుకోవచ్చు. రైలు మార్గం: గుంటూరు నుండి గిద్దలూరు స్టేషన్‌లో దిగి పోరుమామిళ్ల వైపు వెళ్ళు వాహన ములలో కలసపాడుకు చేరుకోగలరు. అందరూ పాల్గొని దైవకృపలో ఆత్మీయ మేలులు పొందాలని కోరుకుంటూ ప్రేమతో ఆహ్వానిస్తున్నామని గురువులు మరియు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమ వివరములు 2వ తేది సోమవారం సాయంత్రం ఐదు గంటలకు అతిథుల ఆహ్వానం, చెక్కభజన కందుల రవి బృందం తో ఊరేగింపు సాయంత్రం 6:00 గంటల క్రైస్తవ సంగీత విభావరి రాత్రి 7 గంటలకు సండే స్కూల్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమం,రాత్రి 8:30 గంటలకు దీపారాధన,రాత్రి 9:30 గంటలకు కానుకల సమర్పణ, అతిధుల సన్మాన కార్యక్రమం భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, కలసపాడు ఎస్.ఐ. చిరంజీవి ఆధ్వర్యం లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎస్సీల ఇళ్లను కూల్చలేదని తప్పుడు ప్రకటన చేయడం సరికాదు

## ఎస్సీల ఇళ్లను కూల్చిన ఆధారాలు ఉన్నాయి
## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానుయేలు

గోపవరం, మేజర్‌న్యూస్: ఐలమ్మ కాలనీలో నవంబర్ 22వ తేదీ బల్లి ఓబయ్య దొడ్డగాల గంగయ్య అయిన ఎస్సీల ఇండ్లు కూల్చలేదని సయ్యద్ గుల్జార్,సయ్యద్ జాఫర్,షేక్ నాయబ్, శనివారం తప్పుడు పత్రికా ప్రకటన చేయడాన్ని దళిత హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా అధ్యక్షులు ఇమ్మానుయేలు అన్నారు. ఆదివారం సిపిఐ కార్యాలయం లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ. ఐలమ్మ కాలనీలో కూల్చిన ఎస్సీల ఇళ్లను 29వ తేదీ శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి బృందం పరిశీలించడం జరిగిందని, అయితే ఈ పరిశీలనలో బల్లి ఓబ య్య దొడ్డగాల గంగయ్య దాదాపుగా 16 సంవత్సరాలుగా అక్కడ రేకు ల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నారని వారికి ఇంటి పన్నులు కరెం టు బిల్లులు కూడా ఉన్నాయని, మా పరిశీలనలో తెలిసిందని, నిర్ధారణ చేయడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామన్నారు.అయితే మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పిఏ అని చెప్పుకునే పర్విద్ అనే వ్యక్తి మా బంధు వులకు పట్టాలు ఉన్నాయని, పైన తెలపబడిన వారితో సహా గుర్తు తెలియని 20 మందితో జెసిపితో వారు ఇంటి వద్ద లేని సమయంలో ఇంటిలో ఉన్న పాపను కూడా బయటికి రమ్మని చెప్పి దళితులు ఏమి చేయలేరు అనే ఉద్దేశంతో వారిని అసభ్య పదజాలంతో దూషించి అక్కడ ఉన్న వారిని భయభ్రాంతులకు గురిచేసి 16 సంవత్సరాలుగా కాపురం ఉంటున్న ఇళ్లను కూల్చడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. అయితే పర్విద్ అనే వ్యక్తి విజయమ్మ పిఏనో కాదో మాకు తెలియదని, విజయమ్మ ఇలాంటి దౌర్జన్యాలను ప్రోత్సహించరని మా అభిప్రాయం అన్నారు. నిజంగా మీకు పట్టాలు ఉంటే రెవెన్యూ అధికా రుల ద్వారా మీరు చేయించాలి తప్ప మీరే జెసిపిలతో ఇళ్లను కూల్చే హక్కు మీకు ఎవరిచ్చారన్నారు. బద్వేల్ పట్టణంలో ఐలమ్మ కాలనీ మొదలుకొని మార్తోమ నగర్ నుంచి అటు గౌరీ శంకర్ నగర్ వరకు ఇటు సుందరయ్య కాలనీ రిక్షా కాలనీ కూడా ఈ కాలనీలన్నీ వామ పక్షాల ఆధ్వర్యంలో పేదలకు నివాస గృహాలు ఏర్పాటు చేయడమైనది. ఈ కాలనీలలో అప్పటిలో కొంతమందికి పట్టాలు ఇచ్చారు చాలా ఇళ్లకు పట్టాలు లేవు వారందరూ కూడా ఇల్లు కట్టుకొని ఇప్పటికీ కూడా కరెంటు బిల్లులు కడుతూ ఇంటి పన్నులు కడుతూ కాపురాలు చేస్తున్నారు. ఇది గుర్తించాలన్నారు. గతంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకుల వెంకటరమణ సారథ్యంలో కొంతమంది దొంగ పట్టాలతో కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ, అవి దొంగ పట్టాలని, రెవెన్యూ వారు పోలీసు వారు నిర్ధారణ చేసి వారిపై కేసులు పెట్టడం కూడా జరిగింది. అందులోనూ




దళితులపైనే కేసులు పెట్టారు తప్ప ఇంకా చాలామంది బడా నాయకుల పేర్లు బయటపెట్టినప్పటికీ వారిని కేసులలో లేకుండా తప్పించారు. కేవలం దళితులపైనే కేసు పెట్టారు. ఇలా బద్వేల్ పట్టణంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వారు మాకు పట్టాలు ఉన్నాయంటూ ఎన్నో ఏళ్లుగా కాపురాలు ఉంటున్న దళితుల ఇండ్లను కూల్చడం వారిపైన దౌర్జన్యం చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు బడుగు బలహీన వర్గాలకు ఎక్కడ అన్యా యం జరిగినా దళిత హక్కుల పోరాట సమితి వారి పక్షాన నిలబడి న్యాయబద్ధంగా పోరాటం చేస్తుందే తప్ప ఇలాంటి తప్పుడు ప్రకటన లకు భయపడేది లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు పెంచలయ్య నాయకులు ఓబులేసు బాధితులు పాల్గొన్నారు.